క్లుప్తంగా...

ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వినతి



ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న వంపుగూడ కాలనీ యూత్ సభ్యులు

హబ్సిగూడ: కాప్రా డివిజన్ పరిధిలోని వంపుగూడ కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి వంపుగూడ కాలనీ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఓపెన్ జిమ్ కోసం అధికారులకు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో యూత్ అధ్యక్షులు కృష్ణ, శివకుమార్, రవీందర్, మణికంఠ, తదితరులు ఉన్నారు.

కల్వర్టు పనుల్లో నిర్లక్ష్యం తగదు



నాచారం కార్తీకేయనగర్‌లో కల్వర్టును పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేతలు

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని కార్తీకేయనగర్ కల్వర్టును పూర్తి చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఉప్పల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం కాంగ్రెస్ నేతలతో కలిసి కల్వర్టును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్తీకేయనగర్ కల్వర్టు పూర్తి కాకపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి కల్వర్టు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాచారం డివిజన్ అధ్యక్షుడు వీఎస్ ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు రాంరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ కృష్ణారెడ్డి, మక్తల శేఖర్‌గౌడ్, నూతనకంటి రాజు, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని అత్యధిక సంఖ్యలో ఉన్న తూర్పు కాపుల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని గురువారం కాపు సంఘం నేతలు ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. తెలంగాణ తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు కామేశ్వరరావు, భిన్నారావు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కవి సమ్మేళనానికి తులసి రమణాచార్యులు



మల్కాజిగిరి: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న కవి సమ్మేళనానికి మల్కాజిగిరికి చెందిన కవి, అక్షక కౌముది సంస్థ అధ్యక్షుడు తులసి రమణాచార్యులు ఎంపికయ్యారు. కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఈ సమ్మేళనం జరుగుతుందని, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.

నియామకం



కీసర: మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ రూరల్ యూత్ ప్రధాన కార్యదర్శిగా కీసర గ్రామానికి చెందిన బొడుసు సాయికుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం మంత్రి మల్లారెడ్డి బొడుసు సాయికుమార్ యాదవ్‌కు శాలువా కప్పి అభినందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున యువతకు తెలియజేస్తూ రానున్న ఎన్నికల్లో యువత బీఆర్ఎస్‌కు ఓట్లు వేసేవిధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ రూరల్ అధ్యక్షుడు నీరజ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జలాల్‌పురం సుధాకర్, నేతలు నాయకపు వెంకటేష్ ముదిరాజ్, బెలిదే రమేష్‌గుప్తా, కందాడి శ్రీకాంత్‌రెడ్డి, మచ్చాని జంగయ్యయాదవ్, తటాకం లక్ష్మణ్, బొడుసు రమేష్‌యాదవ్, భానుచందర్, గుర్రం శ్రీధర్‌రెడ్డి, తుడుం శ్రీనివాస్, పుట్ట రాజు, మొర్గు రవీందర్, జూపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం అందరూ కృషి చేయాలి



బోడుప్పల్‌లో జోడో యాత్ర విజయోత్సవ ర్యాలీలో వజ్రేష్‌యాదవ్



అల్వాల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

బోడుప్పల్: భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఓబీసీ డిక్లరేషన్ కో చైర్మన్ తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహం నుంచి మేడిపల్లి వరకు గురువారం నిర్వహించిన జోడో యాత్ర విజయోత్సవ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలను కుల, మత, వర్గాలకు అతీతంగా ఒక్క తాటిపైకి తీసుకొచ్చిన నేత రాహుల్ గాంధీ అన్నారు. భారత్ జోడో యాత్ర ప్రారంభించి సంవత్సరం పూర్తి అయిందని, ఈ యాత్రలో కాంగ్రెస్‌లో మంచి జోష్ నింపిందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. పీర్జాదిగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, నాయకులు కుర్రి శివశంకర్, రాపోలు శంకరయ్య, వెంకటేశ్‌గుప్తా, హరినాథ్‌రెడ్డి, తోటకూర మల్లేష్‌యాదవ్, విశ్వంగుప్తా తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని ఐక్యం చేసేందుకు భరత్ జోడో యాత్ర

అల్వాల్: దేశాన్ని ఐక్యం చేసేందుకు చేపట్టిన భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఓల్డ్ అల్వాల్ చౌరస్తాలోని ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నాయకులు నిమ్మ అశోక్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, డోలి రమేష్, సీఎల్.యాదగిరి, శ్రీనివాస్‌గౌడ్, సూర్యప్రకాష్‌రెడ్డి, పవన్, శ్రీనివాస్, రాజలింగం, శివకంకర్, సంజీవ్‌కుమార్, సంజీవరెడ్డి, వీనస్‌మేరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

గౌతంనగర్: హిల్‌టాప్ కాలనీకి చెందిన పాసికంటి సాయికుమార్ మల్కాజిగిరి సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్, మల్కాజిగిరి బీ–బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్ సాయి కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ గౌతంనగర్ డివిజన్ అధ్యక్షుడు వాయినాల ప్రవీణ్‌కుమార్, జీవన్‌రెడ్డి, ముత్యం యాదగిరి, పార్టీ సీనియర్ నాయకులు ఫరీద్, హరిశంకర్, నాగరాజు, రాము, మాధవి, శైలజ, ప్రకాష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తేనే సంక్షేమానికి పెద్దపీట

మల్లాపూర్: కాంగ్రెస్‌ను ఆశీర్వదించి గెలిపిస్తే ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఉప్పల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా నాచారంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నాచారం డివిజన్ అధ్యక్షుడు పసునూరి ప్రకాష్‌రెడ్డి, పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ కృష్ణారెడ్డి, రాంరెడ్డి, శేఖర్‌గౌడ్, మహేష్‌యాదవ్, శ్రీకాంత్‌గౌడ్, సునీల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్‌రావు, భిక్షపతి పాల్గొన్నారు.

శ్రీవిశ్వకర్మ యజ్ఞమహోత్సవానికి ఆహ్వానం

మేడిపల్లి: కులవృత్తి సంఘాలకు రూ.లక్ష ఆర్థిక సాయం అందేవిధంగా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నోజు కృష్ణాచారి అన్నారు. గురువారం ఆయన జన్మదిన వేడుకలను పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మంత్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈనెల 17న జరగనున్న శ్రీవిశ్వకర్మ యజ్ఞమహోత్సవానికి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పీర్జాదిగూడ కార్పొరేషన్ అధ్యక్షుడు, గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాశం రాజుయాదవ్, నాయకులు కాట



మంత్రి మల్లారెడ్డికి ఆహ్వానం అందిస్తున్న నాయకులు

పాక కుమార్, భరత్, సునీల్, సత్యనారాయణగౌడ్, భార్గవి, భారతి, శ్రీనివాస్‌చారి, పుల్లయ్యచారి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను కొనసాగిద్దాం

బీజేవైఎం జాతీయ కోశాధికారి సాయిప్రసాద్

అల్వాల్: దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల ఆశయాలను కొనసాగిద్దామని బీజేవైఎం జాతీయ కోశాధికారి సాయిప్రసాద్(టీ సాయి) అన్నారు. గురువారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని హనుమాన్ టికిడిలో ఆయన మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు డి.వెంకటేష్, అజయ్‌రెడ్డి, ఉదయ్ ప్రకాష్, సుజాత, మల్లికార్జున్‌గౌడ్, మల్లికార్జున్ యాదవ్, మల్లేష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పవిత్ర మట్టి సేకరణ...

రామంతాపూర్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మేరా మట్టి – మేరా దేశ్ కార్యక్రమంలో



మచ్చబొల్లారంలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో బీజేపీ నాయకులు

భాగంగా గురువారం రామంతాపూర్ నల్లపోచమ్మ దేవాలయం వద్ద మట్టిని సేకరించారు. మేరా దేశ్ – మేరా మట్టి అసెంబ్లీ కో ఆర్డినేటర్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరావు, సురేఖ, కృష్ణగౌడ్, కొత్తపల్లి రమేష్, సోమ శ్రీనివాస్, అరవింద్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడండి



కాప్రా చెరువును సందర్శించిన రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

మల్కాజిగిరి: గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రాచకొండ కమిషనర్ డీఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. గురువారం సఫిల్‌గూడ వినాయక నిమజ్జన ఘాట్‌ను ఆయన పరిశీలించారు. విద్యుత్ దీపాలు, పార్కింగ్ సౌకర్యం, తాగునీరు, మొబైల్ టాయిలెట్స్ తగినంతగా ఏర్పాటు చేయాలన్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం నిఘా కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని విజయవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకట్‌రెడ్డి, సీఐ రవి కుమార్, నాగరాజు, ఏఈ దీపక్, వీఐ రమేష్ తదితరలు పాల్గొన్నారు.

కాప్రా చెరువును సందర్శించిన సీపీ చౌహాన్

కాప్రా: రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ గురువారం కాప్రా సర్కిల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కాప్రా చెరువును సందర్శించారు. నిమజ్జనానికి వచ్చే భారీ గణనాథులకు జియో ట్యాగింగ్ చేయనున్నట్లు తెలిపారు. నిమజ్జనానికి చెరువుల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల మెడోస్ నూతన కమిటీ ఎన్నిక

బోడుప్పల్: తిరుమల మెడోస్ నూతన కమి టీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొత్త శ్రీవిద్య చక్రపాణిగౌడ్ సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఇల్లూరి శ్రీనివాస్‌గుప్తా, ఉపాధ్యక్షుడిగా గుండాల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఎం.స్వప్నరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆర్.శేఖర్‌రాజు, ఉప ప్రధాన కార్యదర్శిగా లక్ష్మి ఇంద్రాణి, కోశాధికారిగా టి.స్వప్నరెడ్డి, ఉప కోశాధికారిగా శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అంకం హరిప్రసాద్, అసిస్టెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా టి.విజయలక్ష్మి, కార్యనిర్వాహక సభ్యులుగా విజయలక్ష్మి, కుమార్, వెంకట్‌రెడ్డి, మధు, శ్రీనివాస్, జగదీశ్, సదర్‌లాల్, శ్రీధర్‌రెడ్డి, సందీప్ ఎన్నికయ్యారు.



తిరుమల మెడోస్ నూతన కమిటీ ప్రతినిధులు

10న జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు

జవహర్‌నగర్: ఈ నెల 10న జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు స్టాన్లీ జోన్స్, కె.రాజశేఖర్ తెలిపారు. అండర్–14, 16, 18, 20 బాలబాలికలకు రన్నింగ్, జంపింగ్ త్రోయింగ్ ఈవెంట్స్ నిర్వహించనున్నారు. శామీర్‌పేటలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో పుట్టిన తేదీ సర్టిఫికెట్‌తో ఈ నెల 10న ఉదయం 7 గంటలలోపు రావాలని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఈ నెల 30న కరీంనగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఫోన్: 98496 12733.

రావి నారాయణరెడ్డికి నివాళి



రావి నారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

కాప్రా: తెలంగాణ సాయుధ పోరాట యోధులు, కమ్యూనిస్టు నాయకులు రావి నారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా సీపీఐ నేతలు నివాళులర్పించారు. ఈసీఐఎల్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. పలువురు మాట్లాడుతూ.. హైదరాబాద్ సంస్థానంలో భూస్వాములు, పెత్తందారులు, దోపిడీ వర్గాలు, నిజాం పోలీసుల దౌర్జన్యం, రజాకార్ల ఆగడాలతో అల్లాడిపోతున్న ప్రజలకు రావి నారాయణరెడ్డి అండగా నిలిచారని గుర్తు చేశారు. తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన 700 ఎకరాల ఆస్తిలో 500 ఎకరాలు పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఎస్ బోస్, నాయకులు దామోదర్‌రెడ్డి, శంకర్‌రావు, ధర్మేంద్ర, సత్యప్రసాద్, మహేష్, నరహరి, కీర్తన్ తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా మౌలిక వసతుల కల్పన



డ్రైనేజీ పనుల శంకుస్థాపనలో మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. 19వ డివిజన్‌లోని వెస్ట్ హనుమాన్‌నగర్ కాలనీ, కేశవనగర్ కాలనీల్లో రూ.50 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెస్ట్ హనుమాన్‌నగర్‌లో చాలాకాలంగా డ్రైనేజీ సమస్య ఉందని, దానికి శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు. 19 డివిజన్‌లో తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో డివిజన్‌లో మిగిలిపోయిన సమస్యలకు పూర్తిగా పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ సామల పవన్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి

రామంతాపూర్: స్వాతంత్ర్య సమరయోధుడు, హైదరాబాద్ మాజీ మేయర్, రచయిత, అఖిల భారత ముదిరాజ్ సంఘం వ్యవస్థాపకులు కొరవి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతిని గురువారం రామంతాపూర్‌లోని ముదిరాజ్ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బుర్ర మహేందర్ మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన కృష్ణస్వామి ముదిరాజ్ సేవలు మరువలేనివన్నారు. జగదీష్, రవి, రామస్వామి ముదిరాజ్, రాములు, మురళి, కాంత లేఖ, పూనమ్ పాల్గొన్నారు.

నాగారంను అభివృద్ధికి కేరాఫ్‌గా తీర్చిదిద్దుతాం

కీసర: నాగారం మున్సిపాలిటీని అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో సుమారు రూ.9 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టిన సీసీరోడ్డును స్థానిక కౌన్సిలర్ కౌకుట్ల మమతకృష్ణారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో పెద్ద ఎత్తున మున్సిపల్ నిధులను వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మున్ముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్



బండారి మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్ కౌకుట్ల మమత కృష్ణారెడ్డి, కొముర్రెల్లి అనితాసుధాకర్‌రెడ్డి, నేతలు బాలరాజు, శ్రీధర్‌రెడ్డి, వీరారెడ్డి, రమణారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రాధికాప్రియ.. యశోద నందన







జేఎస్ నమీష్‌కుమార్



అన్ని ప్రాంతాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. పలు స్కూళ్లలో చిన్నారులు రాధా, కృష్ణుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఆలయాల్లో పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. పలు కాలనీల్లో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులను అందంగా ముస్తాబు చేసి పోటీలు నిర్వహించారు.



అల్వాల్‌లోని బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో పూజలు



ఓల్డ్ మల్కాజిగిరి అంగన్‌వాడీ కేంద్రంలో..



చెంగిచర్లలోని విద్యాజ్యోతి స్కూల్‌లో..



మేడిపల్లిలోని సరస్వతి ప్లేస్కూల్లో..





అశోక్‌నగర్ ఇందిరా మెమోరియల్ హైస్కూల్లో..



కుషాయిగూడలోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో..